## సీఎస్‌ను కలిసిన

# టీఎన్జీఓస్ బాధ్యులు



వనం నాగయ్య, కెరటం న్యూస్

సమీకృత కలెక్టరేట్ సముదాయాల ప్రారంభోత్సవానికి ఖమ్మం వచ్చిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారి గారిని టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్.అఫ్జల్ హసన్, కార్యదర్శి సాగర్ మరియు జిల్లా బాధ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం మెమెంటో అందజేశారు. ప్రభుత్వ సీఎస్‌గా శాంతికుమారి నూతనంగా బాధ్యతలు చేపట్టడం పట్ల ఆమెకు అఫ్జల్ హసన్ గారు శుభాకాంక్షలు తెలియజేశారు.

**టీజీవోస్ డైరీని ఆవిష్కరించిన మంత్రులు...**

జిల్లా సమీకృత కలెక్టరేట్ ఓపెనింగ్ కు ఖమ్మం వచ్చిన రాష్ట్ర మంత్రులు టీజీవో అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌తో కలిసి ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు షేక్.అఫ్జల్ హసన్, జిల్లా కార్యదర్శి ఆర్వీఎస్.సాగర్ తదితరులు పాల్గొన్నారు. తరువాత రాష్ట్ర సహకార, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు కేతిరెడ్డి సురేష్ రెడ్డి మక్తల్ ఎమ్ ఎల్ ఏ రామ్మోహన్‌తో పాటుగా మరికొంత మంది ప్రముఖులను జిల్లా వచ్చిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛలు అందజేసి, శాలువాలాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ నందగిరి శ్రీను, ఉపాధ్యక్షులు మజీద్, అసోసియేట్ ప్రెసిడెంట్ చుంచు వీరనారాయణ, జిల్లా కోశాధికారి భాగం పవన్ కుమార్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ జిల్లా బుద్ధా రామకృష్ణ నగర అధ్యక్షులు ఎస్.కె నాగుల్ మీరా, నగర స్పోర్ట్స్ అండ్ కల్చర్ ఆర్ ఎన్ ప్రసాద్, రూరల్ తాలూకా యూనిట్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, ఇరిగేషన్ ఫోరం సెక్రటరీ గాలిసేటి నరేష్, ఇరిగేషన్ ఫోరం పబ్లిసిటీ సెక్రటరీ వినోద్,చైతన్య, ఎంప్లాయిమెంట్ ఫోరం అధ్యక్షులు టి.వెంకటేశ్వర్లు తాడేపల్లి కిరణ్ కుమార్, కల్లూరు యూనిట్ అధ్యక్షుడు వజీరుద్దీన్, మెడికల్ ఫోరం అధ్యక్షులు ఫిరంగి శ్రీనివాస్, మహిళా విభాగం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాబాసు జ్యోతి, ఇ.స్వప్న, రఘు నాధపాలెం యూనిట్ ప్రెసిడెంట్ శిరణ్మయి, ఉపాధ్యక్షురాలు జ్యోతి, అఖ్విలబేగం, టీజీవో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,ఉమ్మడి జిల్లాల కో ఆర్డినేటర్ ఖాజామియా,నయిమ్, సరస్వతి, ఉష్తశ్రీ, వేలాద్రి, మల్లేలా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.






## సిపిఐ జాతీయ కార్యదర్శి డి .రాజాకు

# ఎమ్మెల్సీ తాతా మధు స్వాగతం




ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం భారీ సభలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ వెంట ఖమ్మానికి విచ్చేసిన సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి డి రాజాకు ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్ ఘనంగా స్వాగతం పలికారు. ఖమ్మం జిల్లా నూతన కలెక్టరేట్ భవనం ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు పార్థసారథి రెడ్డి, సీనియర్ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావుతో నూతన కలెక్టరేట్ భవనం గురించి ముచ్చటించారు.

**ఎమ్మెల్సీ తాతా మధుకు సీఎం కేసీఆర్ ఫోన్**

ఖమ్మం బహిరంగ సభకు లక్షలాది మందిని తరలించి, ఊహించని రీతిలో మహాద్భుతంగా సభను విజయవంతం చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా ముఖ్యనేతలు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మంత్రి పువ్వాడ, ఎంపీలు నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, తదితరులకు బుధవారం సాయంత్రం ప్రత్యేకించి ఫోన్ చేసి, అభినందించారు. యావత్ దేశాన్ని అబ్బురపర్చేలా సభ ను ఊహించిన దాని కంటే మిన్నగా సభను ద్విగ్విజయం చేశారని సీఎం అన్నారు. అందరూ సమిష్టిగా పని చేసి సభను విజయవంతం చేసి, బీఆర్ఎస్‌కు మరింత ప్రజల మద్దతు చేకూర్చారని సీఎం అభినందించారు. భవిష్యత్ లో కూడా ఇదే స్ఫూర్తితో పని చేసి ప్రజల మద్దతు కూడగట్టాలని పేర్కొంటూ సీఎం అభినందించారు. తాను హెలికాప్టర్ ద్వారా సభ దృశ్యాలను వీక్షించిన సమయంలోనూ కనుచూపు మేర జన సముద్రం కనిపించిందని సీఎం కేసిఆర్ అన్నారు. నిరంతరం పార్టీ నాయకులను, శ్రేణులను సమన్వయం చేస్తూ ముందుకు నడిపించి, ప్రజలతో మమేకమైన పార్టీ ముఖ్యులను ఈ సందర్భంగా సీఎం ప్రత్యేకించి అభినందించారు. ఉమ్మడి జిల్లా చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో సభను విజయవంతం చేశారని సీఎం అన్నారు. దేశంలో ప్రతిపక్ష ఐక్య పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ కేంద్ర బిందువుగా నిలిచిందని, దానికి ఖమ్మం లో జరిగిన సభనే ఒక సూచిక అన్నారు. జాతీయ రాజకీయాల్లో బీఆర్ఎస్ ప్రకంపనలను ఎవ్వరూ ఆపలేరని సీఎం కేసీఆర్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మంత్రి పువ్వాడ, ఎంపీలు నామ, వద్దిరాజుతో అన్నారు.



## అరెస్టులతో ప్రశ్నించే

# గొంతుకలను మూయలేరు



ఖమ్మం, కెరటం న్యూస్

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికమని, అరెస్టులతో ప్రశ్నించే గొంతుకులను మూయలేరని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనం దగ్గర జిల్లా, నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బయల్దేరి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులను పోలీస్ లు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలోనే పట్టుకొని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సంధ్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ...పోలీస్ లు టీఆర్ఎస్ కార్యకర్తల్లా పని చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వంలో స్వేచ్ఛగా మాట్లాడుకునే హక్కు, శాంతి యుతంగా నిరసన తెలిపే హక్కు లేదా అని ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇలానే అనిచి వెసి ఉంటే కేసీఆర్ పరిస్థితి ఏమై ఉండేదో ఆలోచించాలని స్పష్టం చేశారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ కు ప్రజా సమస్యలపై కనీసం మాట్లాడే హక్కు లేదా అని ప్రశ్నించారు.కోటాను కోట్ల రూపాయల ప్రజా ధనం పార్టీ బహిరంగ సభలకు ఖర్చు చేస్తుంటే చూస్తూ ఊరుకోవాల అని అన్నారు. నిరంకుశ పాలనకు కేసీఆర్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ఎన్ని నిర్బంధాలు చేసిన ఎన్ని కేసులు పెట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రజాసమస్యలపై పోరాటాలకు వెనకంజ వేయదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు టి పి సి సి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు, పాలేరు నియోజకవర్గ పి సి సి సభ్యులు రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగర కార్పోరేటర్ మిక్కిలినేని మంజులానరేందర్,జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూర రవిశంకర్, ఖమ్మం నగర కార్పోరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు,లకావత్ సైదువు నాయక్, కొప్పెర ఉపేందర్,సయ్యద్ హుస్సేన్, నగర కాంగ్రెస్ నాయకులు యస్ కె రజీ,శంకర్ నాయక్,గోపి నాయక్, గంగాదర్, వసీం, ఖమ్మం నగర కాంగ్రెస్ అద్యక్షులు అబ్బాస్, రియాజ్, ఫయాజ్, ఇబ్రహీం, నగేష్ తదితర నాయకులు పాల్గొన్నాలు.

# తెలంగాణలో రాక్షస పాలన

## ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్



ఖమ్మం, కెరటం న్యూస్

తెలంగాణలో రాక్షప పాలన అధికారంలో ఉందని, జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణుల అక్రమ అరెస్టులను ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు, టీపీసీసీ సభ్యులు మహమ్మద్ జావిద్ తీవ్రంగా ఖండించారు. బి.ఆర్.ఎస్ పార్టీ పెట్టుకునే సభలు, సమావేశాల సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇళ్లల్లో ఈ రాత్రి పోలీసులు జొరబడి వారిని స్టేషన్లకు తరలించడం పై ఖమ్మం నగరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ స్పందిస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజాస్వామిక వ్యవస్థలో ఇలాంటి దుర్మార్గపు చర్యలు చాలా దారుణమైనవని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలనకు ఇది ఒక నిదర్శనం అని దేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీ నిత్యంప్రజలలో ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బి.ఆర్.ఎస్ పార్టీ యొక్క సభకు వస్తున్నటువంటి పక్క రాష్ట్ర ముఖ్యమంత్రుల ముందు ప్రజా సమస్యల గురించి కాంగ్రెస్ శ్రేణులు ఎక్కడ వీరిని నిలదీస్తారో అన్న భయంతో ఇలాంటి సిగ్గుమాలిన చర్యలకు పాల్పడుతున్నారని స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారి పై పోరుకు కాలు దువ్విన కాంగ్రెస్ పార్టీ ఇలాంటి పిల్ల కోతి చేష్టలకు ఉడత ఊపులకు భయపడదని హెచ్చరించారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి యూ ఇలాంటి నీచ రాజకీయాలకు స్వస్తి పలకాలని, అక్రమ అరెస్టులను నిర్బంధాలను తీవ్రంగా ఖండిస్తూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.